# సింగిల్ పేజీ కథలు

## స్నేహం విలువ

''ఏమండీ, రేపు రజనీ వాళ్లు మనింటికొస్తున్నారట, పక్కింటికి ఫోను చేసింది'' మొహం సంతోషంతో వెలిగిపోతుండగా భర్తతో చెప్పిందా మాట వసంత.

''ఇప్పటికెన్నిసార్లలా ఫోను చేసింది, వచ్చిందా పెట్టిందా?'' నిరాసక్తతగా అన్నాడు ప్రసాద్.

''అబ్బ. ఈసారి మాత్రం ఖచ్చితంగా వస్తుంది!'' నమ్మకంగా చెప్పింది వసంత.

''వాళ్లేమో కోటీశ్వరులంటున్నావ్. మనమేమో ఏవరేజ్ మిడిల్ క్లాస్!''

''అయితేనేం, స్నేహానికవేమీ అడ్డురావు. ఇప్పటి స్నేహమా మాది? పాతికేళ్ల నాటిది, అయినా అది నన్ను మరిచిపోయిందా, మరిచిపోదు కూడా ఎప్పటికీ!''

''అది నిజమేననుకో, కాని మనమ్మాయిని వాళ్లబ్బాయికడగడం న్యాయమేనంటావా, స్నేహాన్ని అడ్డుపెట్టుకుని విపరీతమైన కోరిక కోరినట్టుండదూ..''

''ఏముండదు, అయినా ముందు దాన్ని రానివ్వండి!''

మరుసటి రోజు ఉదయం ఎనిమిదింటికల్లా తనింటి ముందు కారు దిగిన రజనిని సాదరంగా ఆహ్వానించింది వసంత. ఆప్యాయంగా తనని చూస్తూ అలాగే నిలబడిన రజనిని చూసి 'తన స్నేహితురాలికి తనపట్ల వున్న అభిమానాన్ని మరిచిపోలేదు' అని రూఢీ చేసుకుంది వసంత.

అతిథి మర్యాదలు అయిపోయాక తాపీగా కూర్చున్న రజనిని చూసి అసలు విషయం కదిపింది వసంత. ''మా కల్పనన చూసావుగా, నా కూతురని చెప్పుకోవడం కాదగానీ బంగారపు బొమ్మ...''

''సుగుణాల రెమ్మ కూడా'' శృతి కలిపిం రజని.

ఉత్సాహంగా వచ్చేసినాయి ఆ తరువా మాటలు వసంతకి. ''ఏమైనా మంచి సంబంధా వుంటే చెప్పవూ మా అమ్మాయికి!''

''ఓ... దానికేం, మా అబ్బాయే వున్నాడు. వ బ్బాయికే చేసుకుంటాలే'' అని అంటుందను ంది రజని.

కాని ఒక్క నిముషం మౌనం తరువాత అంది జని. ''ఏవైనా నా దృష్టికొస్తే ఫోను చేసి చెప్తాలే'' ంటూ లేచింది.

''అదేంటి లేస్తున్నావ్, ఎక్కడికి?''

''ఎక్కడికేంటి? నేనసలు ఈ వూరుకెందుకొచ్చాననుకున్నావ్, మా అబ్బాయికి పెళ్లిచూపులు. మావారు, మా అబ్బాయి- అమ్మాయి వాళ్ల గెస్ట్ హౌస్‌లో వున్నారు. నేను నిన్ను పలకరించి పోదామని ఇలా వచ్చాను. నేనిక వెళ్లాలి!''



చురుక్కున చూసాడు ప్రసాద్ వసంత వైపు. నిరుత్సాహం నిలువెల్లా ఆవరించిన వసంత మొహం వైపు చూస్తూ అడిగింది రజని. ''వాట్ హేపెండ్. ఏమిటలా అయిపోయావ్, ఎనీ ప్రాబ్లెం?'' అని.

''ఏం లేదు, ఏం లేదు'' తడబడింది వసంత.

''ఈసారి వచ్చినప్పుడు పదిరోజులుంటా మీ ఇంట్లో. సరేనా'' తను వెంటనే వెళ్లిపోతున్నందుకలా వుందనుకుంది వసంత.

''అవునవును. ఈసారి తప్పక నెలరోజులైనా వుండాలి నువ్వు మా ఇంట్లో!'' మొహంలోకి నవ్వు తెచ్చుకుంటూ అంది వసంత.

''చూసావా, ఫ్రెండ్‌షిప్ విలువ!'' ఆమె వెళ్లిపోయాకా అన్నాడు ప్రసాద్ వసంతతో.

''దాన్నేమనకండి. ఎవరి అభిప్రాయాలు వారివి!'' తుంచేసింది వసంత.

తరువాత నెలరోజులకే కల్పనకి పెళ్లయిపోయింది కట్నం లేకుండా. పెళ్లికొచ్చిన రజనిని చూసి పెళ్లికొడుకు 'ఆంటీ' అనడం చూసి నివ్వెరపోయింది వసంత.

''నా ఫ్రెండ్ నీకెలా తెలుసు!'' ఆశ్చర్యంగా అల్లుణ్ణడిగింది వసంత.

''అసలు మీ సంబంధం గురించి నాకు చెప్పింది ఈ ఆంటీయే.''

''నిజమా!'' ఆశ్చర్యంగా అడిగింది వసంత రజనిని.

''అవును. ఆ విషయాలన్నీ తీరిగ్గా మాట్లాడుకుందాం. ముందు ఈ హడావుడి కానీ!'' నవ్వుతూ చెప్పింది రజని.

తరువాత ''నీ రుణం ఈ జన్మలో తీర్చుకోలేనే. అంత డబ్బున్నవాడు, అంత చదువుకున్నవాడు మా అమ్మాయిని కోరి వచ్చాడెందుకా అనుకున్నా, అదంతా నీ చలవన్నమాట!'' కృతజ్ఞతగా అంది వసంత.

''నిజం చెప్పు. మీ అమ్మాయిని మా అబ్బాయికి చేసుకుంటాను అని నేను అనలేదని నువ్వు ఫీలయ్యావా, లేదా!''

''అదీ...''

''నాకు తెలుసు వసంతా, కాని 'ఇట్ వజ్ టూ లేట్' మా అబ్బాయిది లవ్ మేరేజ్! ప్రేమించాను మమ్మీ, ఆ అమ్మాయినే చేసుకుంటాను'' అని అన్నాడు. నేనప్పుడు చాలా బాధపడ్డాను. నా స్నేహితురాలి కూతుర్ని నా ఇంటికి తెచ్చుకోలేకపోయానే అని. కాని ఆ బాధ నాకిప్పుడు అనవసరమనిపిస్తుంది. మీ అల్లుడు మా అబ్బాయికన్నా ఎందులోనూ తీసిపోడు. నేను సంబంధం తెస్తే నువ్వభిమానపడతావని వేరే వాళ్లద్వారా మీ అల్లుడ్ని మీ ఇంటికి పెళ్లిచూపులకి పంపించాను. నువ్వు నన్నపార్థం చేసుకున్నావు కదూ!'' అడిగింది రజని.

కోటీశ్వరురాల్లా కాకుండా, నిజంగా తన స్నేహితురాలిగా కనిపించిన రజనిని ఆప్యాయంగా వాటేసుకుంది వసంత, నీ తప్పేమీ లేదే అన్నట్టు!

**-కె. లలితారాజ్ (ఒంగోలు)**